

ఘనంగా సీత్లా సంబురాలు



ఘట్‌కేసర్, జూలై9: సీత్లా పండుగను గిరిజనులు మంగళవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి ఎన్ఎఫ్‌సీ నగర్‌లో గోర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీత్లా వేడుకల్లో గిరిజనులు గ్రామ దేవలతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బానోత్ రాములు నాయక్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలం ప్రారంభం కాగానే సీత్లా పండుగను నిర్వహిస్తామని తెలిపారు. పంటలు బాగా పండాలని, జీవాలు వ్యాధుల బారిన పడకుండా ఉండాలని అమ్మవార్లకు ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బొక్క ప్రభాకర్‌రెడ్డి, బొక్క జంగారెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొనగా నిర్వాహకులు శంకర్ నాయక్, నెహ్రూనాయక్, ఉమ్లానాయక్, అనుజ, డీజీ నాయక్, మోతీలాల్, లలిత, పార్వతి, రజిత, చిట్టి, పవిత్ర, అమర్‌సింగ్ తదితరులు వారిని ఘనంగా సన్మానించారు.

బోనమెత్తిన పల్లెలు

» రుద్రారం, సాయిపూర్‌లో అమ్మోర్లకు బోనాలు



రుద్రారంలో బోనాలతో పోచమ్మ ఆలయానికి ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు



కొడంగల్ రూరల్/తాండూరు, జూలై 9: ఆషాఢ మాసం సందర్భంగా పల్లెల్లో బోనాల సందడి మొదలైంది. పట్టణాలు, గ్రామాల్లో పండుగ వాతావరణం ఉట్టిపడుతోంది. కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామంలో మంగళవారం గ్రామ దేవత పోచమ్మ బోనాల పండుగను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. తాండూరు పట్టణం సాయిపూర్‌లోని తాతగుడిలోని పోలేరమ్మ, ఈశ్వరమ్మ బోనాల ఉత్సవాలు అంగరంగ వైభంగా జరిగాయి. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, డప్పుచప్పుళ్ల నడుమ మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయాలకు వెళ్లి ప్రదక్షిణలు చేశారు. అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయిపూర్‌లో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దీపానర్సింహులుతో పాటు కాలనీ మహిళలు నైవేద్యం సమర్పించి సల్లంగా చూడాలని, పంటలు బాగా పండాలని వేడుకున్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

» కలెక్టర్ ప్రతీక్ జైన్

ధారూరు, జూలై 9: రెవెన్యూకు సంబంధించిన పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ధారూరు తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ పెండింగ్ ఫైళ్లను ఆయన పరిశీలించారు. 2022వరకు పెండింగ్‌లో ఉన్న సక్సెషన్, మ్యుటేషన్, టీఎం-33 తదితర ఫైళ్లను తనిఖీ చేసి కొన్నింటిని క్లియర్ చేశారు. సక్రమంగా లేని ఫైళ్లను గుర్తించి వాటిని తిరిగి పరిశీలన చేయాలని ఆదేశించారు. 2023కు సంబంధించి పెండింగ్ ఫైళ్లను త్వరగా పరిష్కరించాలన్నారు. ఈ సంవత్సరానికి గాను అన్ని మాడ్యుల్స్‌లో కలిపి 465 ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు ఆయనకు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డీవో వాసుచంద్ర, తహసీల్దార్ సాజిదాబేగం తదితరులు పాల్గొన్నారు. కాగా భూ సమస్యలపై కొంత మంది రైతులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.



ప్రతాప్‌సింగారం వద్ద రైతులతో మాట్లాడుతున్న గౌతమి

మూసీ ప్రక్షాళనకు ప్రత్యేక చర్యలు

మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జాయింట్ ఎండీ గౌతమి

ఘట్‌కేసర్ రూరల్, జూలై 9 : మూసీనది ప్రక్షాళన కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జాయింట్ ఎండీ గౌతమి అన్నారు. మంగళవారం ఆమె మండలంలోని మూసీ పరివాహక ప్రాంతాలైన ప్రతాప్‌సింగారం, కాచవానిసింగారం గ్రామాల్లో పర్యటించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మూసీ ప్రక్షాళనకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు గుర్తు చేశారు. త్వరలో మూసీ ప్రక్షాళన చేపట్టి పరివాహక ప్రాంత ప్రజలకు కాలుష్యం నుంచి విముక్తి కలిగించనున్నట్లు తెలిపారు. అనంతరం ల్యాండ్ పూలింగ్ ద్వారా చేపట్టిన హెచ్ఎండీఏ వెంచర్‌లో పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామచంద్రయ్య, గ్రామస్తులు మలిపెద్ది సుభాష్‌రెడ్డి, పోచంపల్లి ఇంద్రసేనారెడ్డి, ధర్మారెడ్డి, సుభాష్‌రెడ్డి, పంకర్ల అంజయ్యయాదవ్, తదితరులు పాల్గొన్నారు.



కొత్త ఆసరా పింఛన్ల కోసం దరఖాస్తుదారులకు ఎదురు చూపులు తప్పడం లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి ఏడు నెలలు గడిచిపోయినా ఇంత వరకూ కొత్త పింఛన్ల (చేయూత) ప్రస్తావన లేకపోవడంతో ఉసూరుమంటున్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల్లో ఒకటైన చేయూత పథకం కింద పింఛన్ల పెంపు ఇంకా అమలు చేయడం లేదు. ప్రభుత్వం నుంచి స్పష్టత లేకపోవడంతో కొత్త పింఛన్లు ఎప్పుడు మంజూరవుతాయనేది అధికారులు దరఖాస్తుదారులకు చెప్పలేని పరిస్థితి నెలకొంది. చేయూత గ్యారెంటీ అమల్లోకి వస్తే పెండింగ్ దరఖాస్తులతో పాటు కొత్తగా దరఖాస్తు చేసుకోనున్న వారికి ప్రయోజనం చేకూరనుంది.

చేయూత ఏదీ?

ప్రతి నెలా రూ.26.35 కోట్లు పంపిణీ

జిల్లాలో 1,09,833 మంది లబ్ధిదారులకు ఆసరా పింఛన్లు అందుతున్నాయి. పింఛన్ల పేరిట ప్రతినెలా రూ.26,35,86,784 పంపిణీ చేస్తున్నారు. వృద్ధాప్య పింఛన్లు 41,104 మందికి వస్తుండగా, 49,492 మందికి వితంతువు, 12,592 మందికి దివ్యాంగ, 4,608 మంది ఒంటరి మహిళలకు, 143 మందికి చేనేత, 418 మందికి కల్లుగీత, 38 మంది బీడీ కార్మికులకు ఆసరా పింఛన్లు పంపిణీ అవుతున్నాయి. అంతే కాకుండా 199 మంది ఫైలేరియా, 94 మంది డయాలసిస్ బాధితులకు అందజేస్తున్నారు. ఆసరా పింఛన్ కింద రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ.26,35,86,784 చెల్లింపులు చేస్తోంది. బంట్వారం మండలంలో 2,680, బషీరాబాద్‌లో 5,244, బొంరాస్‌పేట్‌లో 5,992, ధారూరులో 4,832, దోమలో 6,052, దౌల్తాబాద్‌లో 6,555, కొడంగల్‌లో 4,825, కోట్‌పల్లిలో 2,940, కులకచర్లలో 6,193, మర్పల్లిలో 6,473, మోమిన్‌పేట్‌లో 5,511, నవాబ్‌పేట్‌లో 4,956, పరిగిలో 5,331, పెద్దేముల్‌లో 5,155, పూడూరులో 5,841, తాండూరులో 5,878, వికారాబాద్‌లో 3,503, యాలాల్‌లో 5,452 మంది లబ్ధిదారులకు ఆసరా పింఛన్లు ఇస్తున్నారు. మునిసిపాలిటీల పరిధిలో కొడంగల్‌లో 1,312, పరిగిలో 1,425, తాండూరులో 7,251, వికారాబాద్‌లో 6,432 మందికి పింఛన్లు వస్తున్నాయి.

కొత్త పింఛన్ల మంజూరు ఎప్పుడో..

» రెండేళ్లుగా ఆపన్నుల ఎదురు చూపులు
» ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు
» కనపడిన అధికారులకల్లా వేడుకోలు



వికారాబాద్, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ఆరు గ్యారంటీల్లో ఒకటైన చేయూత పింఛన్ల పెంపు పథకం ఇంకా అమల్లోకి రాలేదు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, వంట గ్యాస్ సిలిండర్‌పై రూ.500 తగ్గింపు, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు వినియోగించే పేదలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేసే గ్యారంటీ పథకాలు అమలు చేస్తోంది. నిరుపేదలకు పంపిణీ చేసే చేయూత పథకం కింద పింఛన్ల పెంపుపై ఇంకా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు. తాము అధికారంలోకి వస్తే నిరుపేదలకు పంపిణీ చేస్తున్న ఆసరా పింఛన్లను చేయూత పథకం కింద రూ.4 వేలకు పెంచి చెల్లిస్తామని కాంగ్రెస్‌పార్టీ తన మ్యానిఫెస్టోలో ప్రకటించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడిచినా ఇంకా చేయూత గ్యారంటీ అమలు చేసే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీ, రైతు భరోసా అమలుపై దృష్టి సారించిన విషయం తెలిసిందే. చేయూత గ్యారంటీ అమల్లోకి వస్తే పింఛన్ పెండింగ్ దరఖాస్తులతో పాటు కొత్తగా దరఖాస్తు చేసుకోనున్న నిరుపేద వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరిమహిళలు, కల్లు గీత, బీడీ, చేనేత కార్మికులు, ఫైలేరియా, డయాలసిస్ బాధితులకు ప్రయోజనం చేకూరనుంది.

కొత్త ప్రభుత్వం కొలువుదీరి ఏడు నెలలైనా....

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి ఏడు నెలలు గడిచిపోయినా ఇంత వరకూ కొత్త పింఛన్ల (చేయూత) ప్రస్తావన లేకపోవడంతో ఊసురుమంటున్నారు. స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకుని 57-64 ఏళ్ల వయస్సు ఉన్న వారికి అప్పటి కేసీఆర్ ప్రభుత్వం 2022, ఆగస్టులో కొత్తగా ఆసరా పింఛన్లు మంజూరు చేసింది. అప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న ఆసరా దరఖాస్తులతో పాటు 57 -64 ఏళ్ల మధ్య ఉన్న వారికీ ఒకేసారి ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేసింది. ఆ తరువాత రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఆసరా పింఛన్లు మంజూరు చేయలేదు. కొత్తగా ఆసరా పింఛన్ల మంజూరు కోసం వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, కల్లు గీత, బీడీ, చేనేత కార్మికులు, ఫైలేరియా, డయాలసిస్ బాధితులు ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటూనే ఉన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తులు అందజేస్తున్నారు.

పదివేల దరఖాస్తులు పెండింగ్



వృద్ధాప్య పింఛన్‌దారులు మృతి చెందితే నెలవారీ పింఛన్ నిలిపేస్తున్నారే తప్పా, ఆ వెంటనే ఆ వృద్ధుడి భార్యకు మాత్రం వితంతు పింఛన్ మంజూరు చేయలేకపోతున్నారు. జిల్లాలో కొత్తగా చేయూత పింఛన్ల కోసం 10 వేలకు పైగానే దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళలు, దివ్యాంగుల దరఖాస్తులు అధికంగా ఉన్నట్లు సమాచారం. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు కొత్త ప్రభుత్వ హయాంలోనూ ఆఫ్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులు క్షేత్ర స్థాయి విచారణకు నోచుకోకుండా కార్యాలయాల్లో కుప్పలుగా పేరుకుపోతున్నాయి. తమకు ఆసరా పింఛన్లు ఎప్పుడు మంజూరవుతాయంటూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కనపడినఅధికారులను ఆరా తీస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పష్టత లేకపోవడంతో కొత్త ఆసరా ఫించన్లు ఎప్పుడు మంజూరవుతాయనేది అధికారులు దరఖాస్తుదారులకు స్పష్టత ఇవ్వలేకపోతున్నారు.

మందుబాబులకు అడ్డా.. మార్కెట్ గోదాం!

» మత్తులో అసాంఘిక కార్యకలాపాలు
» తరచూ ఘర్షణలు, మహిళలతో గొడవలు
» పట్టించుకోని సంబంధిత అధికారులు



పరిగి మార్కెట్ గోదాం



ఆవరణలో కల్లు పెట్టెలు

పరిగి, జూలై 9: పరిగి వ్యవసాయ మార్కెట్ యార్డు గోడౌన్ మందుబాబులకు అడ్డాగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా వెలిసిన కల్లు దుకాణాలు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలుగా మారాయి. పరిగి మార్కెట్ గోడౌన్ పరిసరాల్లో ఐదు కల్లు దుకాణాలు వెలిశాయి. కల్లు విక్రయ స్థలాలను వదిలి ఏకంగా మార్కెట్ యార్డులోనే అమ్ముతున్నారు. కల్లు తాగేందుకు జనం భారీగా వస్తుండడంతో మార్కెట్‌యార్డు ప్రాంతం మందుబాబులతో కలకలలాడుతోంది. కల్లుప్రియుల ఆగడాలు మితిమీరిపోవడంతో అటు నుంచి వెళ్లేవారు, కూరగాయలకు వచ్చేవారు ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం కొందరు కల్తీ కల్లు ప్రియులు మత్తులో హంగామా సృష్టించారు. తాగిన మైకంలో మహిళలపై గొడవకు దిగారు. మహిళలంతా సదరు వ్యక్తి చేతులు కట్టేసి దేహశుద్ధి చేసిన సంగతి తెలిసిందే. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఏడు నెలల క్రితమే అసెంబ్లీ ఓట్ల లెక్కింపునకు గోడౌన్ ప్రాంతాన్ని లక్షలు వెచ్చించి మరమ్మతు పనులు చేపట్టారు. చుట్టూ ప్రహరీ, పైన పెన్సింగ్‌ను ఏర్పాటు చేశారు. కల్లు వ్యాపారులు ప్రహరీని కూల్చివేశారు. గోడౌన్ ప్రాంతం కల్లు కాంపౌండ్‌కు అడ్డాగా మారింది. పక్కనే మార్కెటింగ్‌శాఖ అధికారుల కార్యాలయం ఉన్నా చూసీచూడనట్లుగానే వ్యవహరిస్తున్నారు. తాగిన మత్తులో చట్ట వ్యతిరేక పనులు జరుగుతున్నాయి. మార్కెటింగ్, ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడం లేదు. మత్తులో అక్కడే పడుకుంటున్నారు. అటుగా వెళ్లాలంటేనే ప్రజలు జంకుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



కూల్చివేసిన గోదాం ప్రహరీ

ఉద్యాన పంటల పరిశీలన

పూడూరు, జూలై 9: మండలంలోని దేవనోనిగూడెం, సోమన్‌గుర్తి గ్రామాల్లోని ఉద్యాన పంటలను జిల్లా ఉద్యాన అధికారి ఎంఏ. సత్తార్ పరిశీలించారు. ఆయా గ్రామాల్లో మంగళవారం ఉద్యాన అధికారి యు.కమల, పరిగి ఉద్యాన అధికారిణి వైజయంతితో కలిసి ఎంఏ.సత్తార్ పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులు వెంకటయ్య, అనంతయ్య వ్యవసాయ క్షేత్రంలోని మామిడి, బంతి, మిర్చి, కాలీఫ్లవర్ పంటలను పరిశీలించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారు రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు పాటించాల్సిన మెళకువలను వివరించారు. మామిడి కొమ్మల కత్తిరింపు, ఎరువుల యాజమాన్యం, కూరగాయల్లో చీడపీడలు, కలుపు నివారణ పద్ధతుల గురించి రైతులతో చర్చించారు. ఉద్యాన శాఖలో గల రాయితీలు, ఆయిల్‌పామ్ సాగు, మల్బరీ, పట్టుపురుగుల పెంపకానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు.



పంటలను పరిశీలిస్తున్న సత్తార్, తదితరులు



తాండూరు ఇందిరా చౌక్

ఏ దారెటు పోతుందో..

» తాండూరులో సూచిక బోర్డులు లేక అవస్థలు
» పట్టించుకోని ఆర్ అండ్ బీ, మున్సిపల్ అధికారులు

తాండూరు, జూలై 9: పై ఫొటోల కనిపిస్తోంది తాండూరులోని ప్రధాన చౌరస్తా ఇందిరా చౌక్. ఇక్కడ నాలుగు కూడళ్లు కూడా ప్రధాన రహదారులే. అయితే ఏ రోడ్డు మార్గం ఎక్కడ వెళ్తుందో సూచించే బోర్డులు లేవు. ఈ చౌరస్తా మీదుగానే చించోళి- మహబూబ్‌నగర్ జాతీయ రహదారి వెళ్తుంది. వీఐపీలు ఏ రోడ్డు మార్గం గుండా వచ్చిన ఈ చౌరస్తా మీదుగానే తాండూరు పట్టంలోకి రావాల్సిందే. ఇందిరాచౌక్ నుండి రైల్వే స్టేషన్‌కు, బస్టాండ్ (కోడంగల్‌రోడ్డు), చించోళి వైపు ,హైదరాబాద్ , పెద్దేముల్ వైపు వెళ్లే మార్గాలున్నాయి. ఈ నాలుగు రోడ్లకు మార్గాలను సూచించే రోడ్డు బోర్డులు పెట్టలేదు. తాండూరు పట్టణానికి కొత్తగా వచ్చిన ప్రయాణికులు, వాహనదారులు, ఇతర రాష్ట్రాల ప్రజలు ఇందిరాచౌక్ రాగానే ఈ ప్రాంతం ఎక్కడ ఉంటుంది. ఎట్లా వెళ్లాలంటూ అడిగి వెళ్తున్నారు. బోర్డుల ఏర్పాటు విషయంలో ఆర్‌అండ్‌బీ, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. కనీసం మున్సిపల్ అధికారులైన ఏ దారి ఏటు పోతుందో సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నడిపించే నాయకుడెవరు?

తాండూరు బీఆర్ఎస్ బాధ్యతలు ఎవరికో..

» అయోమయంలో పార్టీ శ్రేణులు
» నాయకులు, కార్యకర్తలో నెలకొన్న అనిశ్చితి
» పక్కపార్టీల వైపు చూపులు

తాండూరు, జూలై 9: తాండూరు గులాబీ పార్టీకి బాస్ ఎవరు... ఇంతకు సారథ్య బాధ్యతలను ఎవరు తీసుకుంటారు... మన నాయకుడెవరు... మన బాగోగులు ఎవరు పట్టించుకోవడం లేదంటూ బీఆర్ఎస్ శ్రేణులు చర్చించుకుంటున్నారు. తాండూరు అసెంబ్లీ నియోజకవర్గానికి బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఎవరనేది అంతుచిక్కడం లేదు. అధికారంలో ఉన్నప్పుడు వర్గపోరుతో సతమతమైన క్యాడర్ ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉండి పోరాటం చేద్దామన్నా నడిపించే నాయకుడు ఎవరని.. ఎవరివద్దకు వెళ్లాలో తెలియని అయోమయం నాయకులు, కార్యకర్తల్లో నెలకొంది. తాండూరు ఎమ్మెల్యేగా ఐదేళ్లు పని చేసి, గత అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి పాలైన మాజీఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి బాధ్యతలు తీసుకుంటారని అందరు భావించారు. ఆయన ఓటమి చెందిన తర్వాత నాలుగైదు సార్లు మాత్రమే తాండూరు వచ్చి వెళ్లారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత ఇప్పటి వరకూ తాండూరుకు రాలేదు. దీంతో కార్యకర్తలు, నాయకులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ప్రస్తుతం తాండూరు బీఆర్ఎస్ శ్రేణుల్లో నిరాశ అలముకుందని ఆ పార్టీ వారే పేర్కొంటున్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత నియోజకవర్గసారథి ఎవరనే దానిపై స్పష్టత వస్తుందని ఆశించినా.. ఫలితం లేకుండా పోయింది. నెల రోజులు గడిచిపోయినా ఇంత వరకూ ఎటువంటి సమాచారం లేకపోవడంతో పార్టీ శ్రేణుల్లో అనిశ్చితి నెలకొంది. నూతన నాయకుడి కోసం ఎదురు చూస్తున్నారు. బక్రీద్‌కు ముందు రెండు, మూడు రోజుల్లో తాండూరుకు వస్తున్నానని చెప్పిన మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఇంత వరకూ రాకపోవడంతో ఉన్న కొద్ది మంది పార్టీ శ్రేణులు అంతర్మథనంలో పడి 'మన పరిస్థితి ఏమిటి' అని చర్చించుకుంటున్నారు. పట్టించుకునే వారే లేకపోవడంతో ఉన్న కొంత మంది శ్రేణులు ఇతర పార్టీలవైపు చూస్తున్నారు. తాండూరు రాజకీయాలతో పాటు దేశ వ్యాప్తంగా సంచలనమైన పైలెట్ రోహిత్‌రెడ్డి ప్రస్తుతం అంతగా ఆసక్తి చూపించడం లేదన్న వాదన పార్టీ శ్రేణుల్లో వినిపిస్తోంది. ఆయన కోసం త్యాగం చేసిన కార్యకర్తలు, నాయకుల కోసమైన రోహిత్‌రెడ్డి తాండూరుకు వచ్చి అండగా నిలబడాలని పలువురు కోరుతున్నారు. తాండూరు పట్టణంలో బలంగా ఉన్న ద్వితీయ శ్రేణి నాయకత్వం ఇతర పార్టీల వైపు చూస్తున్నాయి. ఆరుగురు కౌన్సిలర్ల బలమున్న తాండూరులో నాయకత్వ లోపంతో క్యాడర్‌లో పట్టు కోల్పోతుంది.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

ఘట్‌కేసర్, జూలై 9 : ఘట్‌కేసర్ ప్రభుత్వాసుపత్రిలో అవసరమైన సిబ్బందిని నియమించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఐద్వా ప్రతినిధులు డిమాండ్ చేశారు. మంగళవారం ఘట్‌కేసర్ ప్రభుత్వాసుపత్రిని సందర్శించి రోగులను, వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఐద్వాజిల్లా అధ్యక్షురాలు వినోద మాటాడుతూ అసుపత్రిలో ఓపీ సేవలు ముగిసిన అనంతరం సాయంత్రం. రాత్రి ఒకే డాక్టర్ అందుబాటులో ఉంటున్నారని దీంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. చిన్నపిల్లలకు అవసరమై సిరప్‌ల కొరత ఉందన్నారు. రోగులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సృజన, అరుణ, సబిత, నిరజ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

వికారాబాద్, జూలై 9: జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని టీయూడబ్ల్యుజే జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసచారి కోరారు. రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాసచారి మంత్రితో మాట్లాడుతూ.. మృతిచెందిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న వికారాబాద్ జిల్లా నుంచే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కొందరు అనారోగ్యానికి గురై మెరుగైన వైద్యానికి నోచుకోక ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనారోగ్యంతో బాధపడే జర్నలిస్టులకు, వారి కుటుంబాలకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందేలా చూడాలని కోరారు. ఇళ్లులేని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, స్థలాలు ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తిచేశారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకునే విధంగా జీవో తీసుకురావాలని కోరారు. ఉత్తమ జర్నలిస్టులకు అవార్డులను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన మంత్రికి విజ్ఞప్తి చేశారు.


మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న శ్రీనివాసచారి

తాండూరు ఆర్టీసీ డిపో మేనేజర్ బదిలీ


సమత

తాండూరు, జూలై 9: దాదాపు రెండేళ్ల పాటు తాండూరు ఆర్టీసి డిపో మేనేజర్ పని చేసిన సమత బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో హైదరాబాద్ నగరంలోని ఉప్పల్ డిపోకు చెందిన కె.సురేష్ కుమార్‌ను నియమించారు. సమత తాండూరు డిపోలో ప్రయాణికులక మెరుగైన సేవలు అందించి అవార్డులను ఈ డిపోకు వచ్చేలా చేశారు. రాష్ట్రంలో పలు డిపోల మేనేజర్లకు బదిలీ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇందులో భాగంగా తాండూరు డిపో మేనేజర్ కూడ బదిలీ అయ్యారు.

గురుకుల కళాశాలకు ఐఎస్‌వో గుర్తింపు



ఐఎస్‌వో గుర్తింపు సర్టిఫికెట్‌ను చూపుతున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ఘట్‌కేసర్ రూరల్, జూలై 9: అంకుషాపూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ అండ్ పీజీ(బుద్వేల్) కళాశాలకు ఐఎస్‌వో గుర్తింపు లభించిందని ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు అధ్యాపకులతో కలిసి ఆయన ఐఎస్‌వో గుర్తింపును కళాశాల ఆవరణలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ కళాశాలకు ఐఎస్‌వో 14001-2015 ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్, ఐఎస్‌వో 50001-2018 ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఐఎస్‌వో 21001-2018 ఎడ్యుకేషనల్ ఆర్గనైజేషన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ వంటి వాటిల్లో సర్టిఫికెట్లు సాధించినట్లు తెలిపారు. అధ్యాపకులు సమష్టి కృషిచేయడం వల్లే ఉత్తమ ఫలితాలు వస్తుండటం వల్లే ఐఎస్‌వో సర్టిఫికెట్లు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియ, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు ఫిషర్స్ డే

మోమిన్‌పేట్, జూలై 9: మండల కేంద్రంలోని చేప పిల్లల కేంద్రం వద్ద బుధవారం ఉదయం 1 గంటలకు ఫిషర్స్ డే ఉత్సవాలను నిర్వహించనున్నట్లు మత్స్యశాఖ అధికారి సౌజన్య మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని మత్స్యకారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు తీర్చాలి

వికారాబాద్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు జొన్నల బస్వరాజ్ కోరారు. శ్రీసత్యసాయి జ్ఞాన కేంద్రంలో మంగళవారం సంఘం జిల్లా సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడారు. అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న విశ్రాంత ఉద్యోగులకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో నగదు రహిత సేవలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నాలుగు కరువు భత్యాలు మంజూరు చేయాలని, వికారాబాద్ జిల్లా కేంద్రంలో వెల్‌నెస్ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నీ మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు. ఈ సందర్భంగా సంఘం కార్యదర్శి కామిడి నర్సింహారెడ్డి ప్రవేశ పెట్టిన తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించి ప్రభుత్వానికి పంపించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో సంఘం కోశాధికారి మల్లయ్య, వికారాబాద్ యూనిట్ అధ్యక్షుడు మాణిక్‌ప్రభు, బందెప్పగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అసోసియేట్ అధ్యక్షుడు బస్వరాజ్

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

ఘట్‌కేసర్, జూలై 9: ఘట్‌కేసర్ ప్రభుత్వాసుపత్రిలో అవసరమైన సిబ్బందిని నియమించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఐద్వా ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ ప్రభుత్వాసుపత్రిని మంగళవారం సందర్శించి రోగులను, వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వినోద మాట్లాడుతూ.. ఆస్పత్రిలో ఓపీ సేవలు ముగిసిన అనంతరం సాయంత్రం. రాత్రి ఒకే డాక్టర్ అందుబాటులో ఉంటున్నారని దీంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని తెలిపారు. ఆస్పత్రిలో నాలుగో తరగతి ఉద్యోగులతో పాటు సెక్యూరిటీ కొరతతో రాత్రి సమయాల్లో రోగులు, వారి కుటుంబసభ్యులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని, పిల్లలకు అవసరమై సిరప్‌లకు తీవ్రమైన కొరత ఉందన్నారు. ఆసుపత్రిలో అన్ని పరికరాలు ఉన్నప్పటికీ నిపుణులు లేక వినియోగించలేక పోతున్నారని, తక్షణమే ప్రభుత్వం స్పందించి అవసరమైన సిబ్బందిని నియమించి రోగులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సృజన, అరుణ, సబిత, నిరజ, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఘట్‌కేసర్ ఆస్పత్రి సందర్శనలో ఐద్వా ప్రతినిధులు

షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించాలి


మేనేజర్ రాధికకు వినతి పత్రం ఇస్తున్న లక్ష్మీనర్సింహారెడ్డి

ఆమనగల్లు, జూలై 9: మండల కేంద్రంలోని విజయ పాలశీతలీకరణ కేంద్రం ఎదుట నిర్మించిన దుకాణ సముదాయాన్ని వెంటనే ప్రారంభించి చిరు వ్యాపారులకు కేటాయించాలని స్థానిక నేతలు, చిరు వ్యాపారులు పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ రాధికను కోరారు. మంగళవారం స్థానిక మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ ఆధ్వర్యంలో పాలశీతలీకరణ కేంద్రంలో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దశాబ్దాల కాలంగా దుకాణ సముదాయం నిర్మించాలని చిరు వ్యాపారుల, స్థానికుల కోరిక మేరకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం దుకాణ సముదాయ నిర్మాణానికి రూ.46 లక్షలు కేటాయించినట్లు పేర్కొన్నారు. తాజా మాజీ ప్రజాప్రతినిధుల చొరవతో దుకాణ సముదాయం నిర్మాణం పూర్తయి రెండేళ్లవుతున్నా ప్రారంభించకపోవడంతో నిరూపయోగంగా మారాయని వారు తెలిపారు. దుకాణ సముదాయం ప్రారంభించి చిరు వ్యాపారులకు కేటాయిస్తే పాలశీతలీకరణ కేంద్రానికి ఆదాయం వస్తుందన్నారు. అదేవిధంగా దుకాణ సముదాయంలో ఒక దుకాణం కడ్తాల మండల మహిళా సమాఖ్యకు కేటాయించి.. మిగతా వాటిని చిరు వ్యాపారులకు అందజేయాలని గ్రామం పంచాయతీలో గ్రామ సభ ద్వారా ఆమోదింపబడిన తీర్మాన ప్రతిని ఈ సందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహ, లాయక్‌అలీ, గురిళ్ల రామచంద్రయ్య, గడ్డం నరేశ్ యాదవ్, కేశని బుచ్చయ్య, సిలువేరు కృష్ణయ్య, కంబాలపల్లి అంజి, సురేశ్, కానుగుల నర్సింహ, రాములు, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల తీరుపై న్యాయవాదుల నిరసన

ఆమనగల్లు, జూలై 9: భద్రాచలంలో న్యాయవాది కృష్ణ ప్రసాద్‌పై పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కోర్టు విధులను బహిష్కరించి బాధిత న్యాయవాదికి సంఘీభావం తెలిపారు. న్యాయవాదిపై పోలీసుల తీరును ఖండించారు. ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపల్లి జగన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయవాదుల పాత్ర కీలకమన్నారు. ప్రజల హక్కులను కాపాడడం కోసం ప్రజల తరఫున నిత్యం పోరాడే వ్యక్తులు న్యాయవాదులు మాత్రమేనని, అలాంటి వారిపట్ల పోలీసులు అమానుషంగా ప్రవర్తించడం సరైంది కాదన్నారు. ఈ విషయాన్ని తెలంగాణ బార్ కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లి కృష్ణప్రసాద్‌కు న్యాయం జరిగే వరకు పోరాడుతామని తెలిపారు. ఆమనగల్లు బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు జగన్, ప్రధాన కార్యదర్శి దుద్దు ఆంజనేయులు, జాయింట్ సెక్రటరీ రామకృష్ణ, ట్రెజరర్ మధు, లైబ్రేరియన్ శేఖర్, న్యాయవాదులు మల్లేశ్, జగన్‌గౌడ్, గణేశ్‌గౌడ్, శేఖర్ శ్రీనివాస్, సత్యనారాయణ, ఆంజనేయులు, సర్దార్ తదితరులు ఉన్నారు.


ఆమనగల్లు కోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

అందుబాటులో ఉండరు.. చికిత్స చేయరు

» పశు వైద్యసేవలపై రైతుల ఆగ్రహం



డాక్టర్ నివేదితతో వాగ్వాదం చేస్తున్న పాడి రైతులు

కేశంపేట, జూలై 9: మండల పశువైద్యులు అందుబాటులో ఉండరని.. సమయానికి చికిత్స అందించడం లేదని పాడి రైతులు కేశంపేట పశువైద్య కేంద్రం ఎదుట ఆందోళన వ్యక్త చేశారు. మండల కేంద్రంతో పాటు అల్వాల, బొదునంపల్లి, చౌలపల్లి, కాకునూర్, లేమామిడి గ్రామాలకు చెందిన పాడి రైతులు మంగళవారం పశువైద్య కేంద్రానికి పశువులను చికిత్స నిమిత్తం తీసుకొచ్చారు. అయితే, పశువైద్యాధికారి లేకపోవడంతో ఆందోళనకు దిగారు. ఈక్రమంలో అక్కడికి వచ్చిన పశువైద్యాధికారి నివేదితతో వాగ్వాదానికి దిగారు. పశువులు రోగాలబారిన పడుతున్నా.. ఎందుకు చికిత్స అందిచడంలేదని ప్రశ్నించారు. ప్రభుత్వ వైద్యులు సక్రమంగా విధులు నిర్వహించకపోడంతో రైతు మిత్రలను ఆశ్రయించాల్సి వస్తుందని, వారు అధిక మొత్తంలో చార్జీ చేస్తున్నారని వాపోయారు. ఆసుపత్రిలో మందులు ఉన్నా ఇవ్వడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మందులను బయటకు తీసుకొచ్చి ప్రదర్శించారు. కేశంపేటకు వచ్చిన మందులను డాక్టర్ అమ్ముకుంటున్నారని ఆరోపించారు. కాగా, సిబ్బంది కొరతతోనే వైద్యసేవలు అందించడంలో అలస్యం జరుతుగుందని డాక్టర్ నివేదిత రైతులకు వివరించారు. రైతులు కేశంపేట ఎంపీడీవో రవిచంద్రకమార్ రెడ్డిని కలిసి విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కేశంపేట పశువైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.



శ్రీకాంత్‌రెడ్డికి బొకే అందజేసి సన్మానిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, కె. శ్రీనివాస్‌రెడ్డి, యూనియన్ నాయకులు

కొంపల్లి శ్రీకాంత్‌రెడ్డికి సన్మానం


రంగారెడ్డి అర్బన్, జూలై 9 : హెచ్‌యూజే ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కొంపల్లి శ్రీకాంత్‌రెడ్డిని మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్, మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. వారితో పాటు మీడియా అకాడమీ మాజీ చైర్మన్లు దేవులపల్లి అమర్, నరేందర్‌రెడ్డి, రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు విరాహత్ అలీ, జాతీయ నాయకులు కల్లూరి సత్యనారాయణ, హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ అధ్యక్షుడు శిగ శంకర్, కార్యదర్శి షౌకత్ తదితరులు సన్మానించారు.



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ విజయలక్ష్మి

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

శంకర్‌పల్లి, జూలై 9 : పట్టణ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని బుల్కాపూర్‌లో మంగళవారం టీయూఎఫ్‌ఐడీసీ నిధులతో చేపట్టే సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. జిల్లాలోనే శంకర్‌పల్లి మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. వర్షాకాలంలో పట్టణ ప్రజలు అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో చెత్తాచెదారం, నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకట్‌రాం రెడ్డి, కౌన్సిలర్లు లక్ష్మమ్మరాంరెడ్డి, గోపాల్ తదతరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి దశరథ రామయ్య

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

» సీనియర్ సివిల్ న్యాయాధికారి దశరథ రామయ్య

చేవెళ్ల, జూలై 9 : విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉన్నతంగా చదువుకోవాలని చేవెళ్ల కోర్టు సీనియర్ సివిల్ న్యాయాధికారి దశరథ రామయ్య సూచించారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్, జూనియర్ కళాశాలలో ర్యాగింగ్ నిరోధక చట్టం, విద్యార్థులకు రక్షణ, డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. కళాశాలలోచదువుకునే విద్యార్థులు తోటి విద్యార్థులను ర్యాగింగ్ చేయడం చట్టరీత్యా నేరమన్నారు. డ్రక్స్ తీసుకుని జీవితాలను పాడుచేసుకోవద్దని సూచించారు. చెడు వ్యసనాలు, అలవాట్లకు దూరంగా ఉండి బాగా చదువుకుని సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సీఐ. భూపాల్ శ్రీధర్, పాఠశాల ప్రిన్సిపాల్ టీనవతి, బార్‌అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గౌతమ్‌రెడ్డి, లీగల్ కౌన్సిల్ కుమార్, నవ్యాయవాదులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

నిధుల మంజూరుకు కాంగ్రెస్ నేతల వినతి

తలకొండపల్లి, జూలై 9: తలకొండపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాలువలు, తాగునీటి పైపులైన్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి రవీందర్‌యాదవ్, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జి అజీమ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ, మైనారిటీ సెల్ మండలాధ్యక్షుడు ఆరిఫ్, నాయకులు తుమ్మ నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

» డీఎల్‌పీవో శంకర్‌నాయక్

పెద్దేముల్, జూలై 9: శుభ్రతను పాటించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని డీఎల్‌పీవో శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని మంబాపూర్ గ్రామ సమీపంలోని మహాత్మాజ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను ఆయన మంగళవారం సందర్శించారు. గురుకుల పాఠశాలలోని గదులను పరిశీలించారు. కిచన్‌షెడ్, తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల పరిస్థితిని తనిఖీ చేశారు. తాగునీటి సరఫరా చేసే ట్యాంకును ఎప్పటికపుడు శుభ్రం చేస్తుండాలని అక్కడి సిబ్బందిని ఆదేశించారు. బ్లీచింగ్‌పౌడర్ చల్లించి శానిటేషన్ పక్కాగా నిర్వహింపజేయాలని ప్రిన్సిపల్‌కు సూచించారు. ఏమాత్రం అజాగ్రత్త వహించినా పిల్లల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించినా ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకు వెనకాడదని చెప్పారు. వంటలు చేసే సమయంలో వంట ఏజెన్సీ వారు శుభ్రతను పాటిస్తున్నారా? లేదా? అనే విషయాన్ని పరిశీలిస్తుండాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. పాఠశాల, కిచన్ పరిసరాల్లో ఎక్కడా మురుగునీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆత్కూర్, రుద్రారం గ్రామాల్లో పర్యటించి పారిశుధ్యనిర్వహణపై ఆరాతీశారు. గ్రామాల్లో పరిశుభ్రతను నెలకొల్పాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఆయన వెంట ఇన్‌చార్జి ఎంపీవో రమేష్, పంచాయతీ కార్యదర్శి సంజీవ్‌కుమార్ ఉన్నారు.

గ్రామశివారు బోర్డు ఏర్పాటు

మంబాపూర్ గ్రామ శివారులో మంగళవారం డీఎల్‌పీవో శంకర్‌నాయక్ స్వాగత బోర్డును ఏర్పాటు చేయించారు. అన్ని పంచాయతీల్లో గ్రామ శివారు బోర్డులు ఏర్పాటు చేయిస్తున్నామని తెలిపారు.



మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో తాగునీటి రుచి చూస్తున్న డీఎల్‌పీవో

గ్రామంలోకి వచ్చేవారికి స్వాగతం చెబుతున్నట్లు, గ్రామ శివారుదాటి వెళ్లి పోయే వారికి ఆగ్రామం తరుపు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఉంటాయని చెప్పారు. అంతే కాకుండా ఏగ్రామ శివారు ఎక్కడి నుంచి ప్రారంభమవుతుంది. ఎక్కడి వరకు శివారు ముగుస్తుందనే విషయం కూడా దీని వల్ల అందరికీ తెలిసిపోతుందని అన్నారు.

పోలీస్ సిబ్బంది ఒత్తిడి లేకుండా పనిచేయాలి

» వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి



మాట్లాడుతున్న ఎస్పీ నారాయణరెడ్డి

వికారాబాద్, జూలై 9 : పోలీస్ సిబ్బంది ఎలాంటి ఒత్తిడి లేకుండా పనిచేయాలని ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. ఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఏఆర్ పోలీస్ అధికారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ సిబ్బంది, అధికారులు ప్రశాంతమైన వాతావరణంలో క్రమశిక్షణతో ఓపికతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రతి ఒక్కరుబాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు. అత్యవసరమైన సమయంలో ప్రతీఒక్కరు అందుబాటులో ఉండాలని, ప్రతీఒక్కరు తెలంగాణ పోలీస్ శాఖకు, జిల్లా పోలీసుకు మంచి పేరు వచ్చే విధంగా పనిచేయాలన్నారు. సమయపాలన క్రమశిక్షణను ప్రతీఒక్కరు పాటించాలని, ప్రతీఒక్కరు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. ఎలాంటి చెడు అలవాట్లకు లోనుకుండా ఆరోగ్యంగా ఉండాలని, పోలీస్ అధికారులు, సిబ్బంది శాఖాపరమైన పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీసీ అదనపు ఎస్పీ పీవీ మురళీధర్, ఆర్‌ఐలు అంజాత్‌పాషా, డేవిడ్ విజయ్‌కుమార్, ఆర్‌ఎస్‌ఐ, ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలకు రాయితీని అమలు చేయాలి



అధికారులకు వినతిపత్రాన్ని అందజేస్తున్న నాపరాయి పరిశ్రమల ప్రతినిధుల బృందం

తాండూరు, జూలై 9: కర్ణాటక తరహా రాయల్టీని తాండూరు ప్రాంతంలోని నాపరాయికి అమలు చేయాలని రాష్ట్ర గనుల శాఖ సెక్రటరీ సురేంద్రమోహన్, డైరెక్టర్ సుశీల్ కుమార్‌లను కోరారు. తాండూరు స్టోన్ అసోసియేషన్, క్వారి మర్చంట్స్ అసోసియేషన్‌ల ప్రతినిధుల బృందం మంగళవారం అధికారులను కలిసి సమగ్ర వివరాలను అందజేశారు. ఈ ప్రాంతంలో అధిక రాయల్టీ వసూలు చేయడం వల్ల సుద్ద, నాపరాయి పరిశ్రమల మనుగడ కష్టమవుతుందన్నారు. ప్రభుత్వానికీ ఆదాయం తగ్గుతుందని ఈ బృందం అధికారులకు వివరించింది. అధిక రాయల్టీ కొనసాగిస్తే భవిష్యత్తులో పరిశ్రమలు మూతబడే పరిస్థితి ఏర్పడుతుందని వారు తెలిపారు. ప్రభుత్వం సుద్ద, నాపరాయి పరిశ్రమలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఎన్నికల సమయంలో సుద్ద, నాపరాయి వ్యాపారులకు ఈ విషయమై హామీ ఇచ్చారని క్వారీ, స్టోన్ వెల్ఫేర్ అసోసియేషన్‌అధ్యక్షుడు అబ్దుల్ రవూఫ్, నయీం తెలిపారు. ఈమేరకు సుద్ద, నాపరాయి పరిశ్రమలను ఆదుకోవడానికి అవకాశముందన్న అంశాలపై అధ్యాయనం చేస్తామని డైరెక్టర్ హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు జుబేర్ లాల, సుజీవ్, నర్సింహులు పయాజ్, జయిపుద్దీన్‌లు ఉన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న పోలెపల్లి నాయకులు

సకల సదుపాయాలతో ఆసుపత్రి నూతన భవన నిర్మాణం

» కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, జూలై 9: ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రికి అత్యాధునిక సదుపాయాలతో నూతన భవనం నిర్మిస్తున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు. 50 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేస్తున్నట్లు తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలో అసంపూర్తి పనులను పూర్తి, ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణంపై మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అధికారులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. భవన నిర్మాణం పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి వినియోగంలోకి తేవాలని, ప్రభుత్వం రూ.17.50 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. అదనంగా భవనానికి మరో రూ.10 కోట్లు కేటాయించాలని సీఎంను కోరగా సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్‌కు దీటుగా ఆధునీకరించి రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించనున్నట్లు తెలిపారు. వెల్దండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణానికి రూ.50 లక్షలు కేటాయించాలని మంత్రి దామోదర రాజనర్సింహను ను కలిసి విన్నవించగా.. అధికారులకు ఆదేశించినట్లు చెప్పారు. కడ్తాల మండలం కేంద్రంలో త్వరంలో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. తలకొండపల్లి, ఇర్విన్, మైసిగండి, గట్టిప్పలపల్లి ప్రభుత్వ ఆసుపత్రుల స్థాయి పెంచి రోగులకు మెరుగైన వైద్యసదుపాయాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కాగా, ఆమనగల్లు మండలం పోలెపల్లి గ్రామ సమీపంలోని దేవర గుట్టపై నందీశ్వర ఆలయ నిర్మాణానికి ప్రభుత్వపరంగా సహకరించాలని స్థానిక నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. సమావేశంలో పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్, ఆమనగల్లు మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, ఆమగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శంకర్, సూదిని కొండల్‌రెడ్డి, అజీమ్, రవియాదవ్, జగన్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

'స్వీయ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ' అభినందనీయం



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాల్వాయి హరీష్, పరమ పూజ్య సుఖ వల్లభదాస్ జీ, రత్నం, తదితరులు

మొయినాబాద్ రూరల్, జూలై 9: విద్యార్థులతో స్వీయ పార్లమెంటు ఎన్నికల కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. మండల పరిధిలోని హిమాయత్ నగర్ చౌరస్తాలోని స్వామినారాయణ్ గురుకుల్ పాఠశాల విద్యార్థులకు ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన స్వీయ పార్లమెంటు ఎన్నికల కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఇందులో భాగంగా విద్యార్థులు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులు కెప్టెన్, వైస్ కెప్టెన్, హౌస్ కెప్టెన్, హౌస్ మానిటర్స్ క్లాస్ మానిటర్స్, డిసిప్లైన్ మానిటర్స్ వంటి వివిధ రంగాల్లో ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులకు పదవీ బాధ్యతల స్వీకరణ నిమిత్తం స్వీయ పార్లమెంట్ సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థుల ప్రతిభను వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల,మత వర్ణ, వర్గ బేధాలు లేకుండా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయమని చెప్పారు. ఇలాంటి పాఠశాలలు మా ప్రాంతంలో కూడా నెలకొల్పి ఎంతో మంది పేద విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గురుకుల్ విద్యాసంస్థల పరమ పూజ్య సుఖ వల్లభదాస్ జీ, విశ్వదర్శన్ స్వామిజీ, మాజీ ఎమ్మెల్యే రత్నం, హాస్టల్ ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్, అధ్యాపక బృందంతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలి



కొత్తూర్ : సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ బాలాజీ

కొత్తూర్, జూలై 9: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమతంగా ఉండాలని స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ హరికిషన్, మున్సిపల్ కమిషనర్ బాలాజీలు సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీ, వైద్య శాఖ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లకు మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు పాల్గొని పలు సూచనలు చేశారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. కాచి వడపోసిన నీటిని తాగాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజు, పీహెచ్‌సీ సిబ్బంది చిట్టిబాబు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో జాగ్రత్తలు పాటించాలి

శంకర్‌పల్లి : వర్షాకాలంలో ప్రజలు రోగాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. శంకర్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం సీజనల్ వ్యాధుల నివారణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఎక్కువడితే అక్కడ చెత్తాచెదారం వేయరాదన్నారు. మున్సిపల్ వాహనాల్లోనే చెత్త వేయాలని తెలిపారు. వర్షపునీరు, మురుగు నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రేవతి, మున్సిపల్ మేనేజర్ అంజన్‌కుమార్, టీఎంసీఆర్ అనూష ఆశావర్కర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



శంకర్‌పల్లి : మాట్లాడుతున్న శంకర్‌పల్లి వైద్యాధికారి రేవతి



బీజేవైఎం కేశంపేట మండలాధ్యక్షుడిగా పాలాది శ్రీనివాస్

కేశంపేట, జూలై 9: బీజేవైఎం కేశంపేట మండలాధ్యక్షుడిగా కొత్తపేట గ్రామానికి చెందిన పాలాది శ్రీనివాస్‌ను నియమించారు. మంగళవారం శంషాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో శ్రీనివాస్‌కు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు యాదీశ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీవర్ధన్‌రెడ్డి, బాబయ్య, కేశంపేట మండలాధ్యక్షుడు రాఘురాములుగౌడ్‌లు నియమాకపత్రం అందించారు. జిల్లా కాసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మోటే శ్రీనివాస్, బీజేవైఎం అధికార ప్రతినిధి శివాజీ, తట్టిపల్లి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యకు పరిష్కారం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



పెద్ద ఎల్కిచర్లలో విద్యుత్ వైర్లను సరిచేస్తున్న సిబ్బంది

చౌదరిగూడ, జూలై 9: మండలలలో పేరుకపోయిన విద్యుత్ సమస్యలపై గత ఆదివారం 'ఆంధ్రజ్యోతి'లో పేరుకుపోతున్న విద్యుత్ సమస్యలు అనే కథనం ప్రచురితమైంది. ఈమేరకు స్పందించిన ట్రాన్స్‌కో అధికారులు పెద్దఎల్కిచర్ల గ్రామం వీరాపూర్‌కు వెళ్లే మార్గంలో ఒరిగిన విద్యుత్ స్తంభాన్ని ఎక్స్‌వేటర్ సాయంతో సరిచేశారు. అలాగే విద్యుత్ అంతరాయానికి కారణమవుతున్న చెట్లకొమ్మలను నరికివేశారు. కిందకు వేలాడుతున్న తీగలను సరిచేశారు. ఈమేరకు ఆయా గ్రామాల ప్రజలు అధికారులను అభినందించారు.



దశరథ్ నాయక్‌ను సన్మానిస్తున్న నాయకులు

పదవిలో లేకున్నా సేవలందిస్తా

కడ్తాల్, జూలై 9: పదవులు ఉన్నా లేకపోయిన నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సేవలు అందిస్తానని కడ్తాల మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్ అన్నారు. పదవులు శాశ్వతం కాదని.. చేసిన పనులు మాత్రం చిరస్థాయిగా ఉంటాయని తెలిపారు. కడ్తాల జడ్పీటీసీగా ఐదేళ్ల చేసుకున్న సందర్భంగా దశరథ్ నాయక్‌కు కడ్తాల మండల కేంద్రంలో మంగళవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. దశరథ్ నాయక్‌ను స్థానిక నాయకులు పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. మండల అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు జోగు వీరయ్య, మహేశ్, శంకర్, మోతిలాల్, శ్రీకాంత్, శ్రీను, సురేశ్, మల్లేశ్, కృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వానాకాలంలో అవస్థే

» జలమయమవుతున్న బషీరాబాద్ గ్రామపంచాయతీ భవనం

» నూతన భవనానికి నిధులు మంజూరైనా పట్టించుకోని వైనం

బషీరాబాద్, జూలై 9: బషీరాబాద్ గ్రామ పంచాయతీ భవనం వర్షం నీటి నిల్వతో జలమయమై ఇటు అధికారులు, అటు ప్రజలు అవస్థలు పడుతున్నారు. వానాకాలమొస్తే చాలు ఇక్కడి భవనం ఎదుట నిలిచిన వర్షం నీటితో ఆ పరిశుభ్రత వాతావరణం నెలకొని లోపాలికి వెళ్ల లేని దుస్థితిని ఎదుర్కోంటున్నారు. ఈ వర్షం నీటి పారుదలకు ఎలాంటి అవకాశం లేకపోవడంతో నీరంతా రోజుల తరబడి ఆవరణలో నిలుస్తోంది. ఫలితంగా పంచాయతీ భవనంలోకి వెళ్లేందుకు కాలు కూడా పెట్టలేని పరిస్థితి ఇక్కడా ఉంది. అయితే ఈ పంచాయతీ భవనం నుంచే గ్రామ పరిపాలన సాగిస్తున్న ప్రత్యేకాధికారి, కార్యదర్శి మాత్రం అపరిశుభ్రంగా ఉన్న నీటిలోంచే రాకపోకలు సాగిస్తూ విధులు నిర్వరిస్తున్నారు. ఇదిలా ఉండగా నూతన పంచాయతీ భవన నిర్మాణానికి ఏడాది కిందటే రూ.20 లక్షల ఈజీఎస్ నిధులు మంజూరైన ఏ ఒక్కరూ కూడా పట్టించుకోకపోవడం గమానార్హం.



పంచాయతీ ఆవరణలో నిలిచిన వర్షపు నీరు

రైతులకిచ్చిన హామీలను అమలు చేయాలి



కీసర: తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు



కులకచర్ల: తహసీల్దార్ మురళీధర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు



పరిగి: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

కీసర, జూలై 9: రైతుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీజేపీ ఆధ్వర్యంలో కీసర తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. రైతులకు వెంటనే రూ.2లక్షల రుణమాఫీ చేయాలని, రైతు బీమా, రైతుబంధు పథకం అమలు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

ఘట్‌కేసర్ రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కు ఇచ్చిన రుణమాఫీ హామీని వెంటనే అమలు చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఎస్టీమోర్చా అధ్యక్షుడు నానావత్ బిక్కునాద్‌నాయక్, విద్యాసాగర్, రాచకట్ల శ్రీశైలం, కాలేరు రామోజీ, సాల్వేరు రఘు, గాయారు రాజేష్, కుమార్ పాల్గొన్నారు.

తాండూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తోందని బీజేపీ కిసాన్ మోర్చా తాండూరు మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో చెప్పిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తాండూరు తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు పాల్గొన్నారు.

పరిగి: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతు సంక్షేమానికి ఇచ్చిన హామీలన్నీ నేరవేర్చాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల పెంటయ్య మంగళవారం పరిగి తహసీల్దార్ ఆనంద్‌రావుకు బీజేపీ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు.

కులకచర్ల: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ మురళీధర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకటయ్యగౌడ్, అంజిలయ్య, మైపాల్, జానకిరామ్, చంద్రలింగం, సురేశ్ పాల్గొన్నారు.

దౌల్తాబాద్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. పార్టీ కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సతీశ్‌ముదిరాజ్, కిసాన్‌మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాండురంగం, జిల్లా కార్యవర్గ సభ్యుడు మోహన్‌రెడ్డి, నాయకులు రాజశేఖర్, కృష్ణ, అంజన్‌కుమార్, దత్తు, రాములు, వెంకట్ నాయక్, ధర్మానాయక్, రామకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఏబీవీపీ నాయకులు

వికారాబాద్, జూలై 9: ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పాలమూరు సంఘటన మంత్రి నరేంద్ర ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1949 జూలై 9న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏర్పడడం జరిగిందని అప్పటి నుంచి విద్యార్థులకు జాతీయ భావాలు నేర్పుతూ జాతీయ పునర్మాణానికి పనిచేస్తున్న ఏకైక సంఘం ఏబీవీపీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ హరీష్ రావు, నగర కార్యదర్శి మహేష్, జాయింట్ సెక్రటరీ ఆదికేశవ్, రాజేందర్, కార్తీక్, అనిల్ కార్తీక్, శ్రీధర్, సంజు, శ్రీశైలం, హర్షవర్దన్, సంతోష్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

కులకచర్ల: ఘనపూర్‌లో ఏబీవీపీ, ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మహవీర్ ఆస్పత్రి వారిచే ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. శిబిరంలో అన్నీ రకాల పరీక్షలు 220 మందికి నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మౌనిక, పాఠశాల హెచ్‌ఎం శంకర్, శేఖర్‌గౌడ్, రాజశేఖర్, శ్రీనివాస్, వెంకటయ్య, హనుమంతు, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఓబీసీ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

మేడ్చల్ టౌన్, జూలై 9: కొత్తగా మేడ్చల్-మల్కాజ్‌గిరి బీజేపీ ఓబీసీ మోర్చ అధ్యక్షుడిగా నియమితులైన చెన్నాపురం మహేందర్ యాదవ్‌ను జిల్లా బిజేపీ నాయకులు కలిసి సన్మానించారు. జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు గౌరారం జగన్‌గౌడ్ ఆధ్వర్యంలో పలువురు బీజేపీ సీనియర్ నాయకులు మంగళవారం మహేందర్ యాదవ్‌ను కలిశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు పి.మోహన్‌రెడ్డి, సాయినాథ్ రెడ్డి, కొండం ఆంజనేయులు పాల్గొన్నారు.

తిరుమల చేరుకున్న కాంగ్రెస్ నాయకులు



మొక్కు తీర్చుకున్న కాంగ్రెస్ నాయకులు

మర్పల్లి, జూలై 9: గడ్డం ప్రసాద్‌కుమార్ ఎన్నికల్లో గెలిస్తే తిరుమలకు వస్తామని మర్పల్లిలోని కాంగ్రెస్ నాయకులు మొక్కుకున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు సురేశ్, మాజీ మార్కెట్ చైర్మన్ సురేశ్, రాచన్న, మరో 10మంది మంగళవారం తిరుమల చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కు తీర్చుకున్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కొడంగల్/కొడంగల్ రూరల్, జూలై 9: గ్రామాలు, పట్టణాల్లో తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ అంతరాష్ట్ర దొంగల ముఠా వరుస దొంగతనాలకు పాల్పడుతోందని సీఐ శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ కొడంగల్ సర్కిల్ పరిధిలోని బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, కొడంగల్ మండలాల్లో వరుస దోపిడీల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు గ్రామాల్లో పోలీసు సిబ్బందితో చాటింపు వేయిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావద్దు

కీసర రూరల్, జూలై 9: విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కీసర సీఐ వెంకటయ్య అన్నారు. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని సెయింట్ ఆండ్రూస్ పాఠశాలలో మంగళవారం సైబర్ క్రైమ్, డ్రగ్స్ వలన కలిగే అనర్థాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యులు, కీసర పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సంతలో అవగాహన

మర్పల్లి, జూలై 9: మర్పల్లి సంతలో సెల్‌ఫోన్ దొంగలు ఉన్నారని, సంతకు వచ్చే ప్రతీ ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని మర్పల్లి ఏఎస్ఐమల్లేశం అన్నారు. మండల కేంద్రంలో జరిగిన సంతలో వివిధ ప్రజలకు తమ వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

గ్రామకంఠం భూమి స్వాధీనం

● తన పొలమంటూ అధికారులతో రైతు వాగ్వాదం ● గడ్డిమందుతో హల్‌చల్



ధారూరు: కంఠం స్థలాన్ని స్వాధీనం చేసుకుంటున్న అధికారులు

ధారూరు, జూలై 9: మండలంలోని కేరెల్లిలో ఆక్రమించిన గ్రామకంఠం స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు అధికారులు ప్రయత్నించగా ఆస్థలం తన పట్టాపొలమని ఓ రైతు గడ్డిమందు డబ్బా పట్టుకుని అధికారులతో గొడవకు దిగాడు. ఇది గమనించిన పోలీసులు రైతును అడ్డుకుని అదుపులోకి తీసుకోవటంతో అధికారులు గ్రామకంఠం స్థలం చుట్టూ కడీలు పాతి స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. కేరెల్లి గ్రామ సమీపంలో వికారాబాద్-తాండూర్ ప్రధాన రహదారి పక్కనే ఉన్న సర్వే నంబరు 139లో రెవెన్యూ అధికారులు సర్వేచేసి 93 గజాల స్థలం గ్రామకంఠం స్థలంగా నిర్ధారించారు. ఈ స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు ఎంపీడీవో నర్సింలు ఆధ్వర్యంలో మంగళవారం అధికారులు అక్కడికి చేరుకున్నారు. ఈస్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తుండగా ఇది తన పట్టాపొలమని గ్రామానికి చెందిన రైతు గోపాల్, కుటుంబసభ్యులు అధికారులతో వాగ్వివాదానికి దిగారు. గోపాల్ గడ్డిమందు డబ్బా పట్టుకుని హల్‌చల్ చేశాడు. గడ్డిమందు తాగి చనిపోతానని బెదిరించడంతో పోలీసులు అడ్డుకుని ఆయనను అదుపులోకి తీసుకున్నారు. దీంతో గోపాల్ కుటుంబసభ్యులు అధికారులతో గొడవకు దిగటంతో సీఐ రామకృష్ణ, ఎస్‌ఐ వేణుగోపాల్ గౌడ్‌లు వెంటనే ప్రత్యేక పోలీసు బలగాలను రప్పించారు. పోలీసు బందోబస్తు మధ్య గ్రామ కంఠస్థలాన్ని స్వాధీనం చేసుకుంటుండగా గోపాల్ కుటుంబం మరోసారి అడ్డుపడటంతో పోలీసులు వారిని నిలువరించారు. దీంతో అధికారులు గ్రామకంఠం స్థలాన్ని స్వాధీనం చేసుకుని చుట్టూ హద్దులు గుర్తించి కడీలు పాతారు.

మొహర్రం ఉత్సవాలు ప్రారంభం



కొడంగల్‌లో పీర్లను నిలుపుతున్న ఎంఐఎం నాయకులు

కులకచర్ల, జూలై 9: కులకచర్ల, చౌడాపూర్ మండలాల్లో మొహర్రం ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 17న మొహర్రం పండుగ జరగనుంది. కులకచర్లలోని అంగడిబజారు మసీదులో, చౌడాపూర్, వీరాపూర్ తదితర గ్రామాల మసీదుల్లో పీర్లను ఏర్పాటు చేశారు. ప్రతీరోజు మసీదుల ముందు కులమతాలకతీతంగా ప్రజలు ఆలావు, ఆటాపాటలు నిర్వహిస్తారు. పీర్లు ఏర్పాటు చేసిన గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

కొడంగల్ రూరల్: కులమతాలకతీతంగా హిందూ-ముస్లింలు జరుపుకునే మొహర్రం ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్కే.గుల్షన్ ఆధ్వర్యంలో కొడంగల్‌లో ప్రతిష్ఠించిన పీర్లకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పది రోజుల పాటు కొనసాగే ఉత్సవాలు ఖాతీబ్ ముజీబుర్ రహెమాన్, ఖాతీబ్ అబ్దుల్ లతీఫ్ ఆధ్వర్యంలో జరుగుతాయని ఆయన తెలిపారు. ఉత్సవాల్లో చివరి రోజు కొడంగల్ నియోజకవర్గంతో పాటు భీమండి, కర్ణాటక, మహారాష్ట్ర, బీదర్, అహ్మదాబాద్, షోలాపూర్, పూణే, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి ప్రజలు తరలివస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ముస్తఫా, ఎండీ.షనవాజ్ హుసేన్, షేక్ రోమాన్, ఎండీ.అమీర్ హుసేన్, ఎండీ.పాష, ఎండీ.ముర్తజా హుసేన్, ఎండీ.వహీద్, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న సిబ్బందికి సన్మానం



సిబ్బందిని సన్మానిస్తున్న సీఐ సత్యనారాయణ

మేడ్చల్ టౌన్, జూలై 53. మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించి బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్తున్న 18మంది సిబ్బందిని మంగళవారం సన్మానించారు. స్థానిక సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ సిబ్బంది, స్థానిక ప్రజలు బదిలీపై వెళ్తున్న వారిని సన్మానించి వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

హుస్నేన్‌పూర్‌లో ఉపాధ్యాయులకు..

కొడంగల్ రూరల్: కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్, మండలంలోని హుసేన్‌పూర్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు సంధ్యను గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు సన్మానించారు. మంగళవారం హుసేన్‌పూర్‌లో పాత కొడంగల్ నుంచి బదిలీపై వచ్చిన ప్రధానోపాధ్యాయుడు క్రాంతికుమార్, ఉపాధ్యాయురాలు సంధ్య, హుసేన్‌పూర్ పాఠశాల నుంచి బొంరాస్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీ అయిన ప్రధానోపాధ్యాయుడు బాకారం మల్లయ్యను గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.



కొడంగల్ రూరల్: హుసేన్‌పూర్‌లో ఉపాధ్యాయులను సన్మానించిన ప్రజాప్రతినిధులు

మొక్కల పంపిణీకి చర్యలు

మేడ్చల్ టౌన్, జూలై 9: మున్సిపల్ చైర్‌పర్సన్ మద్దుల లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి మంగళవారం మున్సిపల్ పరిధిలో వనమహోత్సవం నిర్వహించారు. ప్రతి ఇంటికి కనీసం ఒక మొక్క మున్సిపల్ తరఫున అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు సాయిపేట శ్రీనివాస్ యాదవ్, అమరం హేమంత్ రెడ్డి, నాయకులు మద్దుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాల తనిఖీ

బషీరాబాద్, జూలై 9: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను మంగళవారం బషీరాబాద్ ఎంపీడీవో జె.రాఘవులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరలగతి గదులను పరిశీలించారు. భవనంపైకి ఎక్కిన ఎంపీడీవో స్లాబ్‌పై వర్షం నీటి నిల్వలు ఉండటంతో వెంటనే నీటిని ఖాళీ చేయించాలని అక్కడున్న సిబ్బందికి సూచించారు. అనంతరం వంట గదిలోకి వెళ్లి మెనూ ప్రకారం వంటలు చేస్తున్నారనే దానిపై అక్కడి సిబ్బందిని అడిగారు. విద్యార్థులతో సమావేశమై ఇబ్బందులు ఎమైనా ఉన్నయాంటూ ఆరాతీశారు. విద్యార్థులతో కలిసి ఎంపీడీవో టిఫిన్ రుచి చూశారు. వర్షకాలం దృష్ట్యా పరిశుభ్రత వాతావరణంలో వండి పెట్టాలని సూచించారు.

మంత్రి పొంగులేటిని కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్

బషీరాబాద్, జూలై 9: మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో బషీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి కలిశారు. నూతనంగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం మంత్రిని కృతజ్ఞతలు తెలిపారు. బషీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి రావాలని మంత్రిని చైర్‌పర్సన్ ఆహ్వానించారు. మంత్రిని కలిసిన వారిలో తాండూరు సీనియర్ నాయకులు కరుణం పురుషోత్తంరావు, నవాంద్గి పీఏసీఎస్ వైస్‌చైర్మన్ అజయ్‌ప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చందర్‌లు ఉన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

కులకచర్ల, జూలై 9: మండలంలోని ముజాహిద్‌పూర్‌లో మంగళవారం పారిశుధ్య పనులను ప్రత్యేకాధికారి, ఎంపీవో కరీం పరిశీలించారు. బోరు మోటార్ దగ్గర, మురికి కాల్వల్లో మట్టి తొలగింపు పనులు చేయించారు.

నేడు కట్టమైసమ్మ ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

తాండూరు, జూలై 9: సాయిపూర్ వీరశివాజీ నగర్‌లోని రాయికుంట కట్ట మైసమ్మ ఆలయంలో ఈనెల 10వ తేదీ నుంచి మూడు రోజుల పాటు మైసమ్మ తల్లి ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 10న అగ్రోథకం, గోపూజ, ఆలయ ప్రవేశం మహగణపతి పూజ, స్వస్తి పుణ్యాహ వాచనం, నాంది సమారాభ అంకురార్పణ, యారాశాల ప్రవేశం, మాతృక, వాస్తు క్షేత్ర పాలన్ అన్ని ప్రతిషకత, జలది వాసం, 11న సుప్రభాత సేవ, ఆవాహిత ప్రతిష్ఠాంగ, దేవత హవనం, ధాన్య, పుష్ప, ఫలా, శాయ రివాసం, మంగళహారతి, హనుమాన్ మందిరం నుంచి పుర వీధుల గుండా అమ్మవారి విగ్రహాల ఊరేగింపు, 12న యంత్ర విగ్రహరత్న ప్రతిష్ఠాపనోత్సవం, ప్రాణ ప్రతిష్ఠ, అలంకరణ, ద్రుగ్‌బల్లి (కుంభం), మహబల్లి హరతి, సమూహిత హోమం, కల్యాణం, పూర్ణాహుతి, బోనాలు కార్యక్రమాలను నిర్వహిస్తారు. మూడు రోజుల పాటు అన్నదాన కార్యక్రమాలుంటాయని పేర్కొన్నారు. భజన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు.

ఏర్పుమళ్లలో ఊరడమ్మ ఉత్సవాలు

బొంరాస్‌పేట్: మండలంలోని ఏర్పుమళ్ల గ్రామంలో బుధవారం ఊరడమ్మ మాత విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించనున్నట్లు ఆలయ పురోహితులు జోషి సత్యనారాయణరావు, శ్రీనివాసచారి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం అఖండ దీపారాధన, అంకుర్పాణ, ధ్వజారోహణం, సాయంత్రం అమ్మవారి విగ్రహ ఊరేగింపు, గురువారం సుప్రభాతం, గణపతి గౌరీ పూజ, గోపూజ, పుణ్యహవచనం, నవగ్రహ పూజ, పంచామృత అభిషేకం, ధాన్యాధివాసం, జలధివాసం, పుష్పధివాసం, శయానాధివాసం, గణపతి నవగ్రహ, చండీ దుర్గ హోమం, అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం భక్తులకు అన్నదానం, అమ్మవారి బోనాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

సంక్షిప్తంగా..

మేడ్చల్ టౌన్: మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో ప్రభుత్వ పాఠశాలను స్థానిక కౌన్సిలర్ భవాని రాఘవేందర్ గౌడ్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం కావటంతో పాఠశాల గదులు, టాయిలేట్స్ నిర్వాహణను పరిశీలించారు. పాఠశాల పరిసరాల్లో పారిశుధ్యం పట్ల ప్రిన్సిపాల్ వినయ శ్రీని అడిగి తెలుసుకున్నారు. ఏవైన సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామని కౌన్సిలర్ భవాని ఉపాధ్యాయులతో కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు రాఘవేందర్ గౌడ్ పాల్గొన్నారు.

కులకచర్ల: మండలంలోని అంతారం గ్రామానికి చెందిన మృతుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌట వెంకటయ్య కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు మంగళవారం పరామర్శించారు. అంతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌట వెంకటయ్య గత వారం రోజుల కిందట ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయన కుటుంబాన్ని పార్టీ నాయకులు పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు, మాజీ ఎంపీపీ అంజిలయ్యగౌడ్, మైనారిటీ నాయకులు జలీల్‌ఖాన్, మాజీ ఎంపీటీసీ ఆనందం, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, మాజీ ఉప సర్పంచ్ గోపాల్, నాయకులు సాయన్న, విజయ్‌శంకర్, కృష్ణయ్య, సర్ఫుద్దీన్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కులకచర్ల: హిందుస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తవుతుందని దోమ మండల కేంద్రంలోని హెచ్‌పీ గ్యాస్ నిర్వాహకులు విష్ణువర్ధన్‌రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పది సంవత్సరాల నుంచి వినియోగదారులు హెచ్‌పీ గ్యాస్‌ను ఆదరించడం హర్షణీయమన్నారు. గ్యాస్ స్టౌలను ఏజెన్సీ సిబ్బంది ఉచితంగా మరమ్మతు చేస్తారని, రబ్బర్ ట్యూబ్‌పై కాలపరిమితి ముద్రించి ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కొడంగల్ రూరల్, జూలై 9: రోడ్డుప్రమాదంలో ఓవ్యక్తి మృతి చెందిన సంఘటన కొడంగల్ మండలంలో చోటుచేసుకుంది. రావుల్‌పల్లి గ్రామానికి చెందిన జెల్లి బుగ్గయ్య (40) సోమవారం రాత్రి ఇంటికి వెళ్లేందుకు రోడ్డు దాటుతుడంగా జడ్పీహెచ్ఎస్ పాఠశాల సమీపంలో ఓ లారీ అతివేగంగా వస్తూ ఢీకొట్టింది. ఈ ఘటనలో బుగ్గయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి సోదరుడు సత్యం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై బాలకిషన్ తెలిపారు.

గృహిణి అదృశ్యం



కలసాని ప్రియాంక

ఘట్‌కేసర్ రూరల్, జూలై 9: గృహిణి అదృశ్యమైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ సైదులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. భద్రాద్రీ-కొత్తగూడెం జిల్లా మునుగనూరుకు చెందిన బొజ్జ సాయికుమార్, కలసాని ప్రియాంక(26)తో 2021లో ప్రేమవివాహం చేసుకున్నాడు. దంపతులు ఘట్‌కేసర్‌లో అద్దెకుంటూ జీవనం సాగిస్తున్నారు. భర్త పనేం చేయడంలేదని ప్రియాంక ఈనెల 8వ తేదీన భర్తతో గొడవపడింది. అదే రోజు రాత్రి ప్రియాంక ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో సాయికుమార్ తెలిసిన వారిని, మిత్రులను, బంధువులను విచారించినా ఫలితం లేకుండా పోయింది. దీంతో సాయికుమార్ పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

బోడబండ తండాలో చోరీ

బొంరాస్‌పేట్, జూలై 9: మేడిచెట్టు తండా పంచాయతీ పరిధిలోని బోడబండ తండాలో శంకర్‌నాయక్ అనే వ్యక్తి ఇంట్లో సోమవారం రాత్రి చోరీ జరిగింది. ఈ ఘటనలో రూ.25వేలు నగదుతో పాటు రెండు తులాల బంగారం, 45తులాల వెండి దేవుడి విగ్రహం, కాళ్ల పట్టీలు అపహరణకు గురైనట్లు బాధితులు వాపోయారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా, మండలంలో వరుస దొంగతనాలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

15 మేకలు అపహరణ



గుడిసె ముందు బాధితులు రాములు దంపతులు

కులకచర్ల, జూలై 9: చెల్లాపూర్ గ్రామంలో రైతు దానగళ్ల రాములుకు చెందిన 15మేకలను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. రాములుకు గ్రామ సమీపంలోని పొలంలో గుడిసె ఉండటంతో అందులో 35మేకలను రాత్రి సమయంలో అక్కడే ఉంచేవాడు. రోజూమాదిరిగా సోమవారం రాత్రి తన మేకలను గుడిసెలో ఉంచి ఇంటికి వెళ్లాడు. మంగళవారం ఉదయం గుడిసెలో వెళ్లి చూడగా అందులో ఉన్న 35 మేకల్లో 15మేకలు కనిపించలేదు. అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు మేకలను దొంగలించారు. ఈ చోరీకి వినియోగించిన వాహనం చక్రాల ఆనవాళ్ల గుర్తించి బాధితుడు రాములు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అన్వేష్‌రెడ్డి తెలిపారు.

గంజాయి విక్రయిస్తున్న యువకుడు అరెస్టు

ఘట్‌కేసర్ రూరల్, జూలై 9: గంజాయి విక్రయిస్తున్న ఓ యువకుడిని ఘట్‌కేసర్ పోలీసులు అరెస్టుచేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సీఐ సైదులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. యూపీలోని డియోరియా జిల్లా, మటియార గ్రామానికి చెందిన మనీష్ ఉపాధ్యాయ(25), బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్లలో ఉంటూ రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. డబ్బులు సులభంగా సంపాదించాలనే అత్యాశతో గంజాయి విక్రయిస్తుంటాడు. మంగళవారం సాయంత్రం ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, బైపాస్‌రోడ్డు సమీపంలోని ఓఆర్ఆర్ హోటల్ వద్ద గంజాయి విక్రయించడానికి వచ్చాడు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ఓఆర్ఆర్ హోటల్ వద్ద తనిఖీచేయగా మనీష్ ఉపాధ్యాయ వద్ద 1.12కిలోల గంజాయి పట్టుబడింది. నిఖిల్ అనే వ్యక్తి నుంచి గంజాయి కొనుగోలు చేసినట్లు విచారణలో తెలిపాడు. 1.12కిలోల గంజాయితో పాటు మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకొని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

యువతి స్నానం చేస్తుండగా వీడియో తీసి బెదిరింపులు

● పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు

ఘట్‌కేసర్ రూరల్, జూలై 9: బాత్‌రూంలో ఓయువతి స్నానం చేస్తుండగా రహస్యంగా వీడియో తీసి బెదిరింపులకు పాల్పడిన ఘటన పోచారం ఐటీసీ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, బాధితురాలులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పోచారం ఐటీసీ పోలీస్‌స్టేషన్ పరిధిలో నివాసముండే ఓ యువతి(24) బాత్‌రూంలో స్నానం చేస్తుండగా గుర్తుతెలియని అగంతకుడు రహస్యంగా వీడియో తీసి, తిరిగి ఆమెకే పంపించి వేధింపులకు పాల్పడ్డాడు. తనతో నగ్నంగా మాట్లాడాలని, నగ్న ఫొటోలు పంపించాలని బెదిరించాడు. లేదండే వీడియోలను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేస్తానని బెదిరింపులకు దిగాడు. దీంతో ఆందోళనకు గురైన యువతి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు గుర్తుతెలియని అగంతకుడి ఫోన్ ఆధారంగా గాలింపు చర్యలు చేపట్టారు.

యూట్యూబ్ ఛానల్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

మర్పల్లి, జూలై 9: యూట్యూబ్ ఛానల్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై లేనిపోని ఆరోపణలు చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని కోటమర్పల్లి గ్రామస్థులు మోమిన్‌పేట్ సీఐ ఆంజనేయులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. మూడు రోజుల కిందట ఓ యూట్యూబ్ ఛానల్‌లో బెల్టు షాపులపై ప్రచారం చేసిన వార్తకు స్థానిక ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయని తప్పుడు ప్రచారం చేశారని, ఆ యూట్యూబ్ ఛానల్ వ్యక్తులపై చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలన్నారు. తమ గ్రామంలో గత పదేళ్లుగా ఎలాంటి మద్యం విక్రయాలు లేవని, ఇక ముందు కూడా ఉండవని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, నాయకులు అంజయ్య, నర్సింహారెడ్డి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ట్రైనింగ్ క్లాస్ రద్దు చేయాలి

తాండూరు రూరల్, జూలై 9: అంగన్‌వాడీ సెంటర్లను బంద్ చేసి నేడు (బుధవారం) నిర్వహించతలపెట్టిన ట్రైనింగ్‌క్లాస్‌ను రద్దు చేయాలని కోరుతూ తాండూరు మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు తాండూరు ఐసీడీఎస్ కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మెమో నెం.1334/ఐసీడీఎస్-1/ 2024, 3.4.2024ను తక్షణమే ఉపసంహరించుకోవాలని, సమ్మె సమయంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అంగన్‌వాడీ టీచర్లకు రూ.2లక్షలు, హెల్పర్లకు రూ.లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని డిమాండ్ చేశారు. 60ఏళ్లు నిండిన తర్వాత వీఆర్ఎస్ తీసుకునే సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవో ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. 2023 సెప్టెంబర్ 5న గత ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్-10 ప్రకారం 65ఏళ్లు నిండిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని పేర్కొన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ ప్రాజెక్టు యూనియన్ అధ్యక్షురాలు బేబి, జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మోమిన్‌పేట్, జూలై 9: మండలంలోని టేకులపల్లిలో రూ.5లక్షలతో సీసీరోడ్డు పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మోమిన్‌పేట్ పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. గ్రామంలో మునిరోద్దీన్ ఇంటి నుంచి గూడెపు బిచ్చయ్య ఇంటి వరకు ఎంపీ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రైస్, మాజీ వార్డు సభ్యుడు నీలి శ్రీనివాస్, గ్రామ పెద్దలు, యువకులు ప్రభుగౌడ్, పాండు, పర్శురాంగౌడ్, విఠల్, మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరించాలి



పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేస్తున్న ఉద్యోగులు

పరిగి,జూలై 9: వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరించాలని కోరుతూ, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డికి రెవెన్యూ శాఖ నుంచి వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం కన్వీనర్ కె.జగన్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ, వీఆర్వో వ్యవస్థను తీసివేయడంతో రెవెన్యూ వ్యవస్థ విధ్వంసమైందన్నారు. వివిధ శాఖల్లో పని చేస్తున్న వారిని తిరిగి వీఆర్వోలుగా నియమించాలని కోరారు. విపతిపత్రం ఇచ్చినవారిలో సంఘం నాయకులు ఎండీ జహంగీర్, భీమయ్య పాల్గొన్నారు.